గంజాయి రవాణా అడ్డుకట్టకు విస్తృత తనిఖీలు


అధికారికి ప్రతిభా పురస్కారాన్ని అందిస్తున్న జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి, ఎస్‌ఈబీ ఏఎస్పీ సూర్యచంద్రరావు

ఏలూరు (టూటౌన్): జిల్లాలో గంజాయి రవాణా అరికట్టేందుకు నిత్యం రహదారులపై వాహన తనిఖీలు నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి చెప్పారు. స్థానిక పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లాలో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులు సాధించిన ప్రగతి, నమోదు చేసిన కేసులపై ఎస్‌ఈబీ అదనపు ఎస్పీ ఎన్.సూర్యచంద్రరావు ఆధ్వర్యంలో ఏలూరు, చింతలపూడి, జంగారెడ్డిగూడెం, పోలవరం, కైకలూరు, నూజివీడు ఎస్‌ఈబీ సీఐలు, పోలీసు అధికారులతో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎస్పీ ప్రశాంతి ఎస్‌ఈబీ శాఖ ప్రగతి, కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎస్‌ఈబీ అధికారులు చెక్‌పోస్టుల వద్ద ప్రతి వాహనాన్ని నిశితంగా పరిశీలన చేసి, మద్యం, సారా అక్రమ రవాణాను అడ్డుకోవాలన్నారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబర్చిన అధికారులకు ప్రతిభా పురస్కార అవార్డులను జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి, ఎస్‌ఈబీ అదనపు ఎస్పీ సూర్యచంద్రరావు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ అరుణకుమారి, అసిస్టెంట్ సూపరింటెండెంట్ అమరబాబు, సీఐలు ప్రసాద్ కుమార్, డిస్ట్రిక్ట్ టాస్క్‌ఫోర్స్ సీఐ కె.ధన్‌రాజు, శ్రీనివాసరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి మృతి

ద్వారకాతిరుమల: వివాహ వేడుకకు హాజరై తిరిగి స్వగ్రామానికి మోపెడ్‌పై వెళుతున్న ఓ వృద్ధుడిని గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన మండలంలోని ఎం.నాగులపల్లి అడ్డరోడ్డు జాతీయ రహదారిపై బుధవారం మధ్యాహ్నం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని బుట్టాయిగూడెంకు చెందిన చిలకా పిచ్చియ్య (65) దెందులూరు మండలం శ్రీరామవరంలో జరుగుతున్న తమ బంధువుల పెళ్లికి ఉదయం తన మోపెడ్‌పై వెళ్లాడు. తిరిగి మధ్యాహ్నం స్వగ్రామానికి తిరిగి వెళుతున్న క్రమంలో ఘటనా స్థలం వద్దకు వచ్చేసరికి గుర్తు తెలియని వాహనం ఢీకొని పిచ్చియ్య తీవ్ర గాయాలపాలై ఘటనా స్థలంలో మృతి చెందాడు. ద్వారకాతిరుమల పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏలూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. దీనిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై టి.సుధీర్ చెప్పారు.



‘వైన్’ మత్తుకు అమాయకులు చిత్తు

- వైన్ యాప్ మోసంతో ఘొల్లుమంటున్న బాధితులు
- ఏలూరులోనే 3 వేల మంది వరకు బాధితులు ఉంటారని అంచనా
- ఏలూరు డీఎస్పీ కార్యాలయంలో బాధితుల ఫిర్యాదుతో వెలుగులోకి..

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): జిల్లా కేంద్రం ఏలూరులో భారీ సైబర్ మోసం వెలుగులోకి వచ్చింది. వైన్ అనే ఆన్‌లైన్ యాప్‌లో రూ.లక్షల సొమ్ములు కట్టిన పలువురు బాధితులు ప్రస్తుతం మోసపోయి లబోదిబోమంటున్నారు. కొంతసొమ్ము డిపాజిట్ చేస్తే ఒకటికి మూడు రెట్లు ముట్టజెబుతామని నిర్వాహకులు ఆశ చూపటంతో అమాయకులు వారి ఉచ్చులో చిక్కుకున్నారు. ఈ సంవత్సరం ఫిబ్రవరి నుంచి ఈ వైన్ యాప్ కార్యక్రమాలు నగరంలో సాగాయి. ఒకిరిని చూసి ఒకరు లాభం వస్తుందని ఆశతో ఈ యాప్‌లో డబ్బులు జమచేసి ప్రస్తుతం గొల్లుమంటున్నారు. రెండు రోజులుగా యాప్ కార్యకలాపాలు నిలిపివేయటంతో దిక్కుతోచని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. ఏలూరులోనే సుమారు మూడువేల మంది వరకు బాధితులుంటారని అంచనా వేస్తున్నారు. వీరంతా సుమారు రూ.30 కోట్ల వరకు మోసపోయినట్లుగా తెలిసింది.

మోసానికి తెరతీసింది ఇలా..

తొలుత ఈ వైన్ యాప్‌లో రూ.5,500 డిపాజిట్ చేసిన వాళ్లకు 45 రోజుల్లోగా రోజుకు రూ.302 చొప్పున ఖాతాదారునికి ఇచ్చేవారు. అలా అతను కట్టిన సొమ్ముకు మొత్తం రూ.13,590 వచ్చేవి. రూ.10 వేలు డిపాజిట్ చేసిన వాళ్లకు రోజుకు రూ.1,700 చొప్పున 30 రోజుల్లో రూ.51వేలు వెనక్కు ఇచ్చేవారు. అదే విధంగా రూ.95 వేలు డిపాజిట్ చేసిన వాళ్లకు రోజుకు రూ.12 వేలు చొప్పున 30 రోజుల్లో నిర్వాహకులు ఇచ్చే వాళ్లు. ఇదంతా ఆన్‌లైన్‌లోనే జరిగేది. ఇలా కట్టిన సొమ్ముకు అదనంగా సొమ్ములు రావటంతో చాలామంది ఆశ పడ్డారు. ఇంకా రూ.2 లక్షలు, రూ.4 లక్షలు, రూ.6 లక్షలు ఇలా ఒకేసారి డిపాజిట్ చేసిన వారు కూడా ఉన్నారు. నగరంలోని ఓ కారు ట్రావెల్స్ డ్రైవర్లు చాలా మంది ఈ యాప్ వల్ల మోసపోయారు. కేవలం ఆ ట్రావెల్స్ డ్రైవర్లే రూ.40 లక్షల వరకు ఆన్‌లైన్‌లో చెల్లించినట్టు సమాచారం. వీరిలో చాలా మంది తమ కార్లను తాకట్టు పెట్టి మరీ సొమ్ములు చెల్లించినట్టు తెలిసింది. వీరితో పాటు ఎలక్ట్రికల్ డిపార్ట్‌మెంట్ ఉద్యోగులు, పలువురు వ్యాపారులు కూడా మోసపోయినవారిలో ఉన్నారు. ఆఖరికి యాప్ నిర్వాహకులు గృహిణులను, చిరుద్యోగులను, చిరు వ్యాపారులను కూడా ఒదల కుండా అందినకాడికి దండుకుని యాప్‌ను మూసివేశారు. దీంతో బాధితులు బుధవారం ఏలూరు డీఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగు చూసింది. బాధితులకు న్యాయం చేస్తామని డీఎస్పీ శ్రీనివాసులు హామీ ఇచ్చారు. కేసును సైబర్ క్రైం విభాగానికి బదిలీ చేస్తామని చెప్పారు.

చికిత్స పొందుతూ ప్రైవేట్ ఉద్యోగి మృతి

జంగారెడ్డిగూడెం: సహ ఉద్యోగి తీరుతో మనస్తాపం చెంది ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఓ ఉద్యోగి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు ఎస్సై ఎం.సాగర్‌బాబు చెప్పారు. వివరాలిలా ఉన్నాయి. బుట్టాయగూడెం రాజీవ్‌నగర్‌కు చెందిన కాసారపు వెంకటేశ్వరరావు (25) పట్టణంలోని ఓ సంస్థలో పనిచేస్తున్నాడు. సహ ఉద్యోగి అగ్గాల శ్రీనివాసరావు కంపెనీకి చెందిన రూ.2.60 లక్షలను వ్యక్తిగత అవసరాలకు వాడుకుని, సదరు నగదును వెంకటేశ్వరరావు వాడుకున్నట్లు అధికారులను నమ్మించాడు. దీనిపై వెంకటేశ్వరరావు సహ ఉద్యోగిని నిలదీయగా చెల్లిస్తానని తొలుత పేర్కొన్నా, తరువాత సంబంధం లేదన్నట్లు వ్యవహరించడంతో మనస్తాపానికి గురయ్యాడు. ఈ నేపథ్యంలో ఈ నెల 1న సంస్థ కార్యాలయంలో విషాన్ని సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. వెంటనే కుటుంబసభ్యులు అతనిని స్థానిక ఆసుపత్రికి, అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం విజయవాడ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందాడు. తండ్రి నాగేశ్వరరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.









పుస్తకాలే చిన్నారులకు నేస్తాలు


వేసవి విజ్ఞాన తరగతులలో చిన్నారులు

భీమడోలు: పుస్తకాలు చదివిన చిన్నారులు దివిటీలు మాదిరిగా వెలగాలని డైమండ్స్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తుమ్మల వెంకట ఉమామహేశ్వరరావు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మండే సుధాకర్ అన్నారు. భీమడోలు, పూళ్ల, గుండుగొలను శాఖా గ్రంథాలయాల్లో 31వ రోజైన బుధవారం వేసవి విజ్ఞాన శిక్షణ తరగతులు ఉల్లాసభరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా భీమడోలు గ్రంథపాలకుడు కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ శిక్షణ తరగతుల్లో వారు మాట్లాడుతూ చిన్నారులు ఈ శిక్షణను చక్కగా సద్వినియోగం చేసుకోవడం చాలా సంతోషదాయకమన్నారు. తొలుత యోగాసనాలు, భగవద్గీత శ్లోకాలను చిన్నారులకు వల్లించారు. పూళ్ల గ్రంథపాలకుడు డీఎస్‌బీ అమర్‌నాథ్, గుండుగొలను గ్రంథపాలకురాలు జి.నాగమణి, రిసోర్స్‌పర్సన్ గెదేల ఈశ్వరమ్మ, కురెళ్ల కిషోర్, పెద్దలు, పాఠకులు, చిన్నారులు పాల్గొన్నారు.

వేసవి ప్రత్యేక శిక్షణ తరగతులు

దెందులూరు: విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుంచి పరిశీలన, నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ అలవర్చుకోవాలని పోతునూరు గ్రంథాలయాధికారి డీ.జాన్‌బాబు అన్నారు. బుధవారం పోతునూరు గ్రంథాలయంలో వేసవి ప్రత్యేకశిక్షణ తరగతుల్లో భాగంగా నీతి కథలు చెప్పారు. చెస్, కంప్యూటర్లపై అవగాహన కల్పించారు. గ్రంథాలయశాఖ చిన్నారులకోసం అమలు చేస్తున్న వేసవి శిక్షణ తరగతులను తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు.

విద్యా బోధన సరైన రీతిలో జరగాలి

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): పాఠశాలల్లో విద్యాబోధన సరైన రీతిలో జరగాలని, నూతన విద్యా విధానంలో భాషా నైపుణ్యాలను, సంఖ్యా శాస్త్రాల్లో చిన్ననాటి నుంచే విద్యార్థులకు మెళకువలు నేర్పాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎస్వీ రవిసాగర్ సూచించారు. జన్ భాగిధరి కార్యక్రమాల్లో భాగంగా బుధవారం సమగ్రశిక్ష ఆధ్వర్యంలో స్థానిక సీఆర్‌ఆర్ కళాశాల ఆడియో విజువల్ హాలులో నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఆయన మాట్లాడారు. బాల్య దశలో విద్యార్థులు పలు అంశాలను నేర్చుకోగలిగే సామర్థ్యం కలిగి ఉంటారని, అందుకు తగ్గ బోధనలు అందించే బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపై ఉందని చెప్పారు. ఎస్ఎస్ఏ అకడమిక్ మోనిటరింగ్ అధికారి ఏవీఎస్ఎన్ భాస్కర్ కుమార్ మాట్లాడుతూ జీ20, పునాది అభ్యసనా నైపుణ్యం, సంఖ్యా నైపుణ్యం గురించి, పాఠశాల స్థాయిలో వాటి అమలు ఏవిధంగా జరగాలో వివరించారు. పెదవేగి జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ వైఎస్ఎస్ చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులకు నైపుణ్యంతో కూడిన విద్య అవసరమన్నారు. ఈ సందర్భంగా జీ20, ఎస్‌ఈపీ, ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమానికి సంబంధించిన టీఎల్ఎం, సమ్మర్ క్యాంప్, తరళ్, నిపుణ్‌భారత్ వంటి అంశాలపై పాఠశాల స్థాయిలో నిర్వహించిన వివిధ కార్యక్రమాలను డాక్యుమెంట్లు, వీడియో క్లిప్పింగులు, ఫొటో ప్రదర్శన ఇచ్చారు. అనంతరం విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సీఆర్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.వీరభద్రరావు తదితరులు పాల్గొనగా, సమగ్రశిక్ష సెక్టోరియల్ అధికారులు, డైట్ లెక్చరర్లు, రిసోర్స్‌పర్సన్లుగా వ్యవహరించారు.

ప్రజల్లో పెరుగుతున్న ఆధ్యాత్మిక భావాలు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): ఇటీవల ప్రజల్లో ఆధ్యాత్మిక భావాలు పెంపొందుతున్నాయని ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు పేర్కొన్నారు. బుధవారం స్థానిక 7వ డివిజన్ బెనర్జీపేటలోని సీతారామ అభయాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో వివిధ దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న మేయర్ దంపతులు తొలుత ప్రతిష్ఠా మూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు. ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని, ప్రతి ఒక్కరిలోనూ శాంతియుత ఆలోచనలు కలుగుతాయని, తద్వారా సమాజంలో సుస్థిర శాంతి స్థాపన సాధ్యమౌతుందని వారు పేర్కొన్నారు. తొలుత ఆలయంలో పునఃపూజ, హోమం, గంగాపూజ, పీఠ, యంత్ర పూజ చేసి కుంభం పోసి మహాపూర్ణాహుతి, మంగళ హారతి నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులకు మహాన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేశారు. కార్పొరేటర్ పిల్లంగోళ్ల శ్రీదేవి, పాలడుగు మురళీ శ్యామ్, రాజా మురళి, బెనర్జీపేట భక్తబృందం పాల్గొన్నారు.

నేడు వైష్ణవ సేవా సంఘం భవనానికి శంకుస్థాపన

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): స్థానిక హేలాపురి శ్రీవైష్ణవ సేవా సంఘ భవన నిర్మాణానికి గురువారం ఉదయం 7.46 గంటలకు ఎమ్మెల్యే ఆళ్ల నాని శంకుస్థాపన చేయనున్నట్టు ఆ సంఘ ప్రతినిధులు తెలిపారు. మాదేపల్లి రోడ్డులోని ఇందిరమ్మ కాలనీ ఫేజ్-2లో భవన నిర్మాణం తలపెట్టామని పేర్కొన్నారు. ఎంపీ కోటగిరి శ్రీధర్, నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు పాల్గొంటారని తెలిపారు.

కారులో గంజాయి తరలిస్తున్న ఇద్దరి అరెస్టు


పట్టుబడిన గంజాయి నిందితులతో పోలీసులు

పెదబయలు (అల్లూరి సీతారామరాజు జిల్లా): గంజాయిని తరలిస్తున్న ఇద్దరిని అరెస్టు చేసినట్టు ఎస్ఐ పులి మనోజ్ కుమార్ తెలిపారు. బుధవారం సీతగుంట పంచాయతీ మునిడిపుట్టు జంక్షన్‌లో కారును తనిఖీ చేయగా 9 కిలోల గంజాయితో ఇద్దరు వ్యక్తులు పట్టుబడ్డారు. ఏలూరు మండలం శ్రీనివాసరావుపేటకు చెందిన కొల్లూరి తేజ ప్రసాద్, తూర్పుగోదావరి జిల్లాకు చెందిన నాలబత్తుల విజయ్‌కుమార్ ముంచంగిపుట్టు మండలం శివారులో కొనుగోలు చేసిన గంజాయిని పాడేరు వైపు కారులో తరలిస్తుండగా పట్టుకున్నామని ఎస్ఐ తెలిపారు. గంజాయి, కారు స్వాధీనం చేసుకుని నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని పేర్కొన్నారు. వాహన తనిఖీల్లో హెచ్‌సీ సత్యారావు,సిబ్బంది పాల్గొన్నారు.

మునిసిపల్ అటెండర్ సస్పెన్షన్

నరసాపురం: తరచూ మద్యం తాగి విధులకు హాజరవుతున్న అటెండర్‌ను మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు సస్పెండ్ చేశారు. మున్సిపల్ కార్యాలయంలో అటెండర్‌గా పనిచేస్తున్న సీహెచ్ వెంకటేశ్వరరావు రోజూ మద్యం తాగి విధులకు హాజరవుతున్నాడు. బుధవారం కూడా తప్పతాగి విధులకు హాజరవ్వడంతో గుర్తించిన కమిషనర్ పోలీసులకు సమాచారం ఇచ్చి వారితో బ్రీత్ ఎనలైజర్ పరీక్ష చేయించారు. దీనిలో హాల్కహాల్ 336.80 మోతాదు ఉన్నట్టుగా నిర్ధారణ అయ్యింది.

శ్రీవేంకటేశ్వరస్వామి వారి దేవస్థానము

ద్వారకాతిరుమల (చిన్నతిరుపతి), ఏలూరు జిల్లా, Ph : 08829-271427
Website: www.dwarakatirumala.org e-mail: eo_dwarakatirumala@yahoo.co.in

REV/66/14/2023-SUPDT(C2) Dt.06.06.2023 — ఇ-ప్రొక్యూర్‌మెంట్/సీల్డ్ టెండర్/బహిరంగ వేలము ప్రకటన

[illegible] శ్రీ స్వామివారి [illegible] ది. 26.06.2023న [illegible] ఉ.గం.11.00 ల నుండి ఇ-ప్రొక్యూర్‌మెంట్/సీల్డ్ టెండర్/బహిరంగ వేలము నిర్వహించబడును.

క్ర.సం.	[illegible]	కాల పరిమితి	ధరావత్తు
1.	[illegible]	[illegible]	2,00,000/-

1. [illegible] బహిరంగ వేలములో పాల్గొనవలెను.
2. టెండర్ షెడ్యూల్ [illegible] తేదీ : 12.06.2023 నుండి 25.06.2023 వరకు
3. టెండర్ షెడ్యూల్ [illegible] తేది 26.06.2023 ఉ.గం. 10.00 నుండి గం.11.00 వరకు
4. [illegible] ది.12.06.2023 నుండి www.apeprocurement.gov.in [illegible]

గమనిక : [illegible] ఫోన్ నెంబర్లు. 08829-271427, [illegible]

[illegible] — [illegible] కార్యనిర్వహణాధికారి

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

రామచంద్రరావుపేట బ్రాంచ్
ఆర్ ఆర్ పేట, ఏలూరు, ఏలూరు జిల్లా, ఫోన్ నెం.08812-236757

సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

Ref: SARFAESI/2023-24 Date:02.05.2023

[illegible]

సెక్షన్ 13(3) తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002

[illegible] ది.01.05.2023 నాటికి రూ.25,51,291.84 [illegible]

[illegible]	[illegible] తేది.01.05.2023 నాటికి బకాయి మొత్తం	తేది.31.12.2022 నుండి 30.04.2023 [illegible]	[illegible]	[illegible]	మొత్తం బకాయి
హౌసింగ్ లోన్	రూ. 25,03,759.84	రూ. 47,532.00	0.00	0.00	రూ. 25,51,291.84

[illegible] రూ.25,51,291.84 [illegible] తేది.02.05.2023 [illegible]

సెక్యూర్డ్ ఆస్తి వివరములు

[illegible] తేది.19.05.2016 [illegible]

[illegible]

తేది : 07.06.2023
ప్రదేశం : ఏలూరు
సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కెనరా బ్యాంక్ Canara Bank

ప్రాంతీయ కార్యాలయం : రాజమండ్రి
రికవరీ సెక్షన్, 80-31-4, సాయి శ్రీ కాంప్లెక్స్, జెఎన్ రోడ్డు, రాజమండ్రి ☎ 0883-2555609

స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

[illegible] రూల్స్, 2002 లోని రూల్ 8(6) [illegible] సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన.

[illegible] తేది 26-06-2023న "ఎక్కడ ఏలా ఉన్నది" "ఉన్నది అలా" మరియు "ఎక్కడ ఏమున్నదో అది" [illegible]

ఇ-వేలం తేది & సమయం: తేది. 26-06-2023, ఉ॥ 10.30 గం.లకు

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కెనరా బ్యాంక్ వారి ఖాతా నెం. 209272434 కు తేది: 23-06-2023. సా॥ 5.00 గం.ల లోపుగా చెల్లించవలెను.

కెనరా బ్యాంక్, గుడివాకలంక బ్రాంచ్ (3721), ఫోన్: 08812-278827, 8331015663

1. [illegible] బకాయి మొత్తం: తేదీ. 03-06-2023 నాటికి రూ.11,83,007/- + [illegible] [illegible] రిజర్వు ధర: రూ. 8,91,000/- | ధరావత్తు సొమ్ము రూ.89,000/-

కెనరా బ్యాంక్, తణుకు బ్రాంచ్ (2776), ఫోన్: 08819-220611, 8331015660

2. [illegible] బకాయి మొత్తం: తేది. 31-05-2023 [illegible] రూ. 9,29,662.26/- [illegible] రిజర్వు ధర: రూ. 9,00,000/- | ధరావత్తు సొమ్ము: రూ.90,000/-

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింకును రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్ సంబంధిత బ్రాంచ్ మేనేజర్ గారిని లేదా కెనరా బ్యాంక్, రాజమండ్రి ప్రాంతీయ కార్యాలయం, అధీకృత అధికారి గారిని బ్యాంకు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 0883-2555609, 9900312906, 9948581624.

తేది: 07-06-2023, ప్రదేశం: ప్రాంతీయ కార్యాలయం, రాజమండ్రి — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

సాక్షి క్లాసిఫైడ్స్

Education

- D.Ed., ప్రత్యేక విద్యా అడ్మిషన్స్ కొరకు సంప్రదించండి. ఫోన్ : 9948600642 [H-780867]
- అపోలో పారా మెడికల్ కాలేజి రైతు బరోసా కేంద్రం వద్ద వట్లూరు, ఏలూరు. పారా మెడికల్ కోర్సులు.DMLT, DANS, DOA, DMIT, DDLY , DCIT అడ్మిషన్లు జరుగుచున్నవి. స్టాఫ్ కావలెను. సంప్ర. 9492535129 [P-1233574]

Services

GOLD FINANCE

- బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299 [B-2356]
- బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 90009 92521 [B-2402]
- బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999 [B-781978]

BUSINESS

- వీడియో ఎడిటింగ్ చేయబడును. వివాహాల వర్కవుట్ల, ప్రోమో సాంగ్స్, పోలో సాంగ్స్, షార్ట్ ఫిలింస్, ఇంటర్వ్యూస్ ఎడిటింగ్ మరియు మిక్సింగ్ చేయబడును. కంపెనీలు, న్యూస్, చర్చ్ మీడియా ప్రాజెక్టుల కొరకు సంప్రదించగలరు. [illegible] ఏలూరు. సెల్.86881 00287 [P-1233576]

CHANGE OF NAME

- I, Vutala Rajini wife of Vutala Chittibabu, R/o 1-145, Komatilippa, Mogalthur mandal, Deyyala thippa PO, West Godavari, Andhra Pradesh-534281, changed the name of my minor son Vutala Syam Kumar aged 3 years as Vutala Ricky Babu. I have changed only my son name and not his religion. [WB-10650]

Wanted

- ప్రముఖ కంపెనీ నందు మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్‌టైమ్/ఫుల్‌టైమ్ పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలయును. జీతం: 15000+ ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 8341371684 [G-786409]
- కొత్తగా ప్రారంభించిన మా కంపెనీలో పని చేయుటకు M/F కావలెను. Qlf: 10th, ఇంటర్ పాస్/ఫెయిల్. Income: 13-18k. Age: 18-40. రూం+ఫుడ్ ఫ్రీ. 63047 87951, 93812 74704. [NA-22181]
- OPDSS (P) Ltd వారికి తణుకు సమీపంలోని ప్రముఖ విద్యాసంస్థ నందు సెక్యూరిటీ గార్డ్స్, లేడీ గార్డ్స్, Ex Army వారు కావలెను. ఫోన్ : 85550 19520, 96039 17921 [V-1926]
- గ్లోబల్ సర్టిఫైడ్ కంపెనీ నందు గొప్ప అవకాశం. ఇంటి వద్ద చేస్తూ నెలకు 20 వేలు పైన సంపాదన. నిరుద్యోగులు, గృహిణులు, 18+ అందరూ అర్హులే. ఫోన్: 93925 06545 [V-794620]
- హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ:16K-18K. విజయవాడ. Ph: 9640528899, 9640648899. [HA-257]
- హైదరాబాద్ లో బేబీకేర్, పేషెంట్ కేర్, ఇంటిపని, వంటపని చేయుటకు అర్జెంటుగా కావలెను. జీతం: 15-25వేలు, రూం+మీల్స్ ఫ్రీ,12 Hrs. & 24/7 Hrs. ఫోన్ : 9701155505. [HA-30806]
- VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు అర్జెంటుగా కావలెను ఆయా, వార్డ్ బాయ్స్, నర్సులు, వంటవారు, RMP Dr, Q:5th- డిగ్రీ. 10-30 వేల జీతం, భో+రూం ఫ్రీ, Hyd, Ph: 7995365999 [HA-261]

గమనిక

సాక్షి తెలుగు దిన పత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటన దారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

కంప్యూటర్ విద్యకు ఎంతో ప్రాధాన్యత



కంప్యూటర్లు అందించిన తిరుమల డెయిరీ యాజమాన్యం ప్రతినిధుల బృందాన్ని సత్కరిస్తున్న ఇన్‌చార్జి కె.అనంతలక్ష్మి

భీమడోలు: విద్యార్థి దశ నుంచి సాంకేతిక విద్యను అలవర్చుకున్నట్లయితే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని తిరుమల మిల్క్ ప్రాడక్ట్స్ ఇండస్ట్రియల్ హెడ్ లారెంట్ అన్నారు. గుండుగొలనులోని మావులేటి సోమరాజు జెడ్పీ ఉన్నత పాఠశాలకు బుధవారం తిరుమల డైయిరీ యాజమాన్యం ఆర్థిక సాయం రూ.8 లక్షలతో 10 కంప్యూటర్లు, 10 ఛైర్స్, టేబుళ్లను అందించారు. రాష్ట్ర ప్రభుత్వం గుండుగొలను జెడ్పీ ఉన్నత పాఠశాలను ప్లస్ టుగా వర్గోన్నతి కల్పించింది. ఈ పాఠశాలలో ఇంటర్ తరగతులు ప్రారంభిస్తున్నారు. ఈ నేపథ్యంలో పాఠశాలోని పదో తరగతి, ఇంటర్ విద్యార్థులకు ఉపయుక్తంగా ఉన్న కంప్యూటర్లను తిరుమల యాజమాన్యం అందించింది. ఇంటర్‌లో చేరిన యువతులకు కంప్యూటర్ శిక్షణ అందించారు. అనంతరం పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం కె.అనంతలక్ష్మీ తిరుమల సంస్థ ప్రతినిధులను దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్‌ఎం కె.అనంతలక్ష్మీ, డైరెక్టర్ ఫెడ్రిక్, డిప్యూటీ ఇండస్ట్రియల్ డైరెక్టర్ రవిదేవరాజు, ప్లాంట్‌మేనేజర్ అమిత్, రీజనల్ మేనేజర్ రాజ్‌మోహన్, ప్లాంట్ హెచ్‌ఆర్ మేనేజర్ మల్లికార్జునరావు, పీసీ ఛైర్మన్ సూరాబత్తుల మాధవ్, పీజీటీలు పాల్గొన్నారు.

వైభవంగా సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ





ఉంగుటూరు రామాలయం విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు, రాముడు,సీత, లక్ష్మణ, ఆంజనేయస్వామి విగ్రహాలను ప్రతిష్ఠించిన దృశ్యం

ఉంగుటూరు: రామనామస్మరణ నడుమ సీతారాములు,లక్ష్మణ, ఆంజనేయస్వామి, వినాయకుని విగ్రహాలను ఉంగుటూరు కమ్మవారి వీధిలో నూతనంగా నిర్మించి ఆలయంలో బుధవారం వైభవంగా ప్రతిష్ఠించారు. మూడురోజులుగా నిర్వహిస్తున్న పూజల్లో కడియాల బాలకిషోర్, ఈనూష, చోడే శ్రీనివాసరావు, అన్నపూర్ణ, కొడాలిరాజేంద్ర ప్రసాదు,నాగమణి దంపతులు పాల్గొన్నారు. కమిటీ సభ్యులు పాతూరి వంశీకృష్ణ, రెడ్డి శివప్రసాదు, కొండ్రెడ్డి శ్రీనివాస్ పర్యవేక్షించారు. ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు ఈ కార్యక్రమంలో పాల్గొని పూజలు చేశారు. ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, ఉప సర్పంచి పాతూరి జగదీస్, వైసీపీ నాయకులు ఇనగళ్ల ధర్మాజి, పత్తిపాటి దుర్గం ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు. మాజీ ఎమ్మెల్యేలు గన్ని వీరాంజనేయులు, కొండ్రెడ్డి విశ్వనాథంలు రాముల వారి ని దర్శించుకున్నారు. గన్ని ఆంజనేయులు వెంట ఏఎంసీ మాజీ ఛైర్మన్ పాతూరి విజయకుమార్, రెడ్డి సూర్యచంద్రావు, ఇమ్మని గంగాధరరావు ఉన్నారు.

అతిసార నివారణకు ప్రణాళిక

గణపవరం: అతిసార నివారణకు గణపవరం మండలంలో ప్రత్యేక ప్రణాళిక అమలు చేస్తున్నామని, దీనికి అందరూ సహకరించాలని గణపవరం పీహెచ్‌సీ వైద్యాధికారి పులపర్తి సంతోష్ అన్నారు. బుధవారం పీహెచ్‌సీలో అతిసార నివారణ పక్షోత్సవాల సందర్భంగా ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, మిడ్ హెల్త్ ప్రొవైడర్లు, ఆరోగ్య సహాయకులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఐదేళ్ల లోపు పిల్లలకు విరేచనాలు అవుతుంటే వారికి ఓఆర్‌ఎస్‌ద్రావణం, జింక్ మాత్రలు ఇవ్వాలని సూచించారు. కమ్యూనిటీ హెల్త్ అధికారి బాబు, పీహెచ్‌సీ సీహెచ్‌వో జాలాది విల్సన్ పాల్గొన్నారు.

రైతులు, కౌలు రైతుల సంక్షేమానికి కృషి



పోలసానిపల్లిలో కౌలు రైతుకు గుర్తింపు కార్డులను అందిస్తున్న సర్పంచ్ షేక్ రహీమాబేగం హసేనా

భీమడోలు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతులు, కౌలు రైతుల పక్షపాతి అని, వారి సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నారని పోలసానిపల్లి సర్పంచ్ షేక్ రహీమా బేగం హసేనా అన్నారు. పోలసానిపల్లి సచివాలయంలో బుధవారం సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అర్హత గల కౌలు రైతులకు కౌలు గుర్తింపు కార్డులను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీ పరిధిలోని 189 మంది కౌలు రైతులకు కార్డుల ద్వారా పథకాల్లో రాయితీలు, పంట నష్ట పరిహారం తదితర పథకాలు అమలవుతాయన్నారు. మాజీ ఉపసర్పంచ్ అంబటి నాగేంద్ర ప్రసాద్, వీఆర్వో డి.సింహాచలం, వెల్ఫేర్ అసిస్టెంట్ రమేష్, రైతు రుగ్మాంగధరరావు పాల్గొన్నారు.

ఎంపీ కోటగిరికి సత్కారం



ఎంపీ కోటగిరి శ్రీధర్‌ని సత్కరిస్తున్న ఫుట్‌బాల్ కమిటీ అధ్యక్షుడు వై. శ్రీనివాసరావు

ఉంగుటూరు: ఫుట్‌బాల్ కమిటీ రాష్ట్ర అసోషియన్ గౌరవ అధ్యక్షుడిగా ఎంపీ కోటగిరి శ్రీధర్ ఎన్నికైన సందర్భంగా కైకరానికి చెందిన వైసీపీ నాయకుడు, ఎంపీ అసోషియన్ అధ్యక్షుడు వై. శ్రీనివాసరావు బుధవారం ఏలూరు వెళ్లి కోటగిరి శ్రీధర్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు వైసీపీ నాయకులు పెదిరెడ్డి శివ,శానం రామ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీ ఛైర్మన్ ప్రమాణస్వీకార ర్యాలీకి తరలిరండి

దెందులూరు: ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల జెడ్పీచైర్మన్‌గా గంటా పద్మశ్రీ ప్రసాద్ ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా నిర్వహించే ర్యాలీకి మండలంలో వైఎస్సార్ సీపీ శ్రేణులంతా అధిక సంఖ్యలో హాజరుకావాలని వైఎస్సార్ సీపీ దెందులూరు మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని బుధవారం కోరారు. శ్రీరామవరంలో ఆయన మాట్లాడుతూ గురువారం ఉదయం 8.30 గంటలకు పెదపాడు మండలం సత్యవోలు నుంచి ఏలూరు వరకు బైక్ ర్యాలీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి ఆధ్వర్యంలో నిర్వహిస్తామన్నారు.

మండలాభివృద్ధికి కృషి

దెందులూరు: అందరి సహాయ సహకారాలతో దెందులూరు మండలం అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తిరుపతిస్వామి అన్నారు. దెందులూరు మండల ఈఓఆర్‌డీగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన ఆయన బుధవారం ఎంపీడీఓ ఏబీపీవీ లక్ష్మిని మర్యాదపూర్వకంగా కలిశారు. తిరుపతి స్వామి టీ.నర్సాపురం మండలంలో ఈఓఆర్‌డీగా, ఇన్‌చార్జి ఎంపీడీఓగా పనిచేస్తూ బదిలీపై దెందులూరు వచ్చారు. మండలంలోని గ్రామ కార్యదర్శులు ఈఓఆర్‌డీకి స్వాగతం పలికారు.

సత్యవోలు నుంచి భారీ ర్యాలీ

పెదపాడు: ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేయనున్న ఘంటా పద్మశ్రీ ప్రసాదరావును అభినందించేందుకు పెదపాడు మండలంలోని పలువురు కార్యకర్తలు గురువారం ఏలూరు తరలివెళ్లనున్నారు. సత్యవోలులోని ఘంటా పద్మశ్రీ ప్రసాదరావు తన నివాసం నుంచి ఉదయం 7.30గంటలకు ర్యాలీగా బయలుదేరి పెదపాడు మీదుగా ఏలూరు జిల్లా పరిషత్ కార్యాలయానికి ర్యాలీగా బయలు దేరుతారు. ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, పద్మశ్రీ ప్రసాదరావుతో పాటు ర్యాలీగా బయలు దేరి ఏలూరులోని జిల్లా పరిషత్‌కు చేరుకుంటారు. మండలంలోని కార్యకర్తలు అభిమానులు, నాయకులు ప్రమాణ స్వీకారం కార్యక్రమం ర్యాలీల్లో పాల్గొనాలని ఆయన కోరారు.

ఫ్యామిలీ ఫిజీషియన్ పథకంలో వైద్య సేవలు

గణపవరం: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పేదల వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని, దీనిలో భాగంగా ప్రవేశపెట్టిన ఫ్యామిలీ ఫిజీషియన్ సేవలు అందరూ వినియోగించుకోవాలని గణపవరం మండలం చిలకంపాడు సర్పంచ్ చుక్కా అప్పారావు అన్నారు. బుధవారం గ్రామ సచివాలయం వద్ద ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం నిర్వహించారు. పిప్పర పీహెచ్‌సీ వైద్యాధికారిణి కె.ప్రియాంక మహిళలు, కిశోర బాలికలకు వైద్య పరీక్షలు చేసి మందులు అందించారు.ఆరోగ్య సహాయకు డు నామాలరాజు, డేటా ఆపరేటర్ వసంత, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

నాగిరెడ్డి పరామర్శలు

దెందులూరు: గాలాయగూడెంలో రైతాంగ సమాఖ్య రాష్ట్ర నేత, వైఎస్సార్ సీపీ సీనియర్ నేత ముసునూరి సీతారామయ్య, గంగన్నగూడెంలో రైతాంగ సమాఖ్య రాష్ట్రనేత, వైఎస్సార్ సీపీ సీనియర్ నేత ఇరుకులపాటి సాంబశివరావును ఏపీ వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ ఎంవీఎస్ నాగిరెడ్డి పరామర్శించారు. అనంతరం ఇటీవల మృతి చెందిన కూచిపూడి వెంకట సుబ్బయ్య కుటుంబసభ్యులను ఆయన పరామర్శించారు. జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం గంగరాజు, గాలాయగూడెం సర్పంచ్ చిలకా వెంకట సుబ్బారావు, సానిగూడెం సర్పంచ్ శనిపల్లి రామకృష్ణ (విష్ణు), ఎంపీటీసీ సొంగా ప్రమీలారాణి, సొసైటీ చైర్మన్ బోయపాటి గాంధీ, వైఎస్సార్ సీపీ నేతలు మొటపర్తి గాంధీ, బోయపాటి గణేష్, ముసునూరి వెంకటేశ్వరరావు, ముసునూరి సాంబశివరావు, వార్డు మెంబర్లు శ్రీధర్, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.



















